


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 19 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08

# 7093 సర్పంచ్‌లుగా కాంగ్రెస్ ఛాంపియన్

**ప్రభుత్వ పనితీరు...అదే పల్లె తీర్పు**

**మూడు విడతల విజయం కాంగ్రెస్ పరం**

**తెలంగాణ స్టేట్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ప్రజలిచ్చిన తీర్పే నిదర్శనమని అఖండ విజయం కాంగ్రెస్ ప్రభంజనం కసుల ముందు కదలాడిందని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం నాడు ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినాక జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఉప ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుతుంటే, పల్లెలు కూడా అదే దారిలో నడుస్తూ కాంగ్రెస్ కు మరోసారి పల్లెలు పట్టం కట్టాయని, ఇది రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. గ్రామీణ ..మిగతా 2లో



# కార్యకర్తలే ఆయువు పట్టు

**ప్రతిపక్షాలవి మసిపూసి మారేడుకాయలా రాజకీయాలు**

**మంత్రి పొంగులేటి**

**కొత్తగూడెంలో ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధుల అభినందన సభ**

భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని, ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన 400 మందికిపైగా ..మిగతా 2లో



## ఆలేరు సెగ్మెంట్లో కాంగ్రెస్

# విజయ కేతనం

**ఆలేరులో చక్రం తిప్పిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**80 శాతం సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ కైవసం**

**ఆలేరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన బీర్ల ఐలయ్య**



ఆలేరు, అక్షిత ప్రతినిధి : ఉమ్మడి నల్గొండ జిల్లా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలుపొందింది అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో 80% స్థానాలు కాంగ్రెస్ గెలవడం మామూలు విషయం కాదని అన్నారు. మొదటి విడత మరియు మూడవ విడత స్థానిక ఎన్నికల్లో ఆలేరు నియోజక వర్గంలోని 8 మండలాల్లో 140 స్థానాలు గెలుపొందినట్లు తెలిపారు. 80 శాతం స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులు కైవసం చేసుకోవడంతో పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్ ..మిగతా 2లో

# పంచాయతీ పరిసమాప్తం

**ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు**



ఖమ్మం/అక్షిత బ్యూరో : ఖమ్మం జిల్లా పరిధిలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో ..మిగతా 2లో




# స్వచ్ఛత మన అందరి బాధ్యత

**పరిశుభ్రతతోనే ఆరోగ్యం**

**మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంతరెడ్డి**

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి : ప్రజలు తమ ఇంటి పరిసరాలు, పని చేసే ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకుంటేనే మనమందరం ఆరోగ్యకరమైన జీవితం పొందగలుగుతామని మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హనుమంత్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ..మిగతా 2లో

## స్వచ్ఛత మన అందరి బాధ్యత




**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో ఆయన విద్యార్థినిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిశుభ్రత కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు, ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతగా భావించి స్వచ్ఛతను పాటించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ,తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాల్లో చెత్త నిల్వ లేకుండా చూసుకోవడం వంటి అంశాలని వివరించారు. పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు,సీజనల్ జ్వరాలు నివారించవచన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని,కళాశాలలు స్వచ్ఛతకు ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు,అధ్యాపకులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కళాశాల ప్రాంగణంలో శ్రమదానం చేసి చెత్తను తొలగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, యేనేపల్లి యాదగిరి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, కళాశాల అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరిశుభ్రత ద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ, బాధ్యతా భావం పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## ఆలేరు సెగ్మెంట్లో కాంగ్రెస్ విజయ కేతనం



**మొదటి పేజీ తరువాయి...**

వచ్చిందని అన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. ఆలేరు ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని మరోసారి స్థానిక ఎన్నికలు రుజువు చేశాయని చెప్పారు. భారీ మెజారిటీతో సర్పంచులను గెలిపించిన ఆలేరు ప్రజలకు బీర్ల ఐలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల్లో నిరంతరం ఉంటే విజయం సాధిస్తారని తెలిపారు. మార్నింగ్ వాక్ తో ఈ విజయాలు సాధ్యం అయ్యాయని అన్నారు.

## పంచాయతీ పరిసమాప్తం



**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీలకు 566 సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యులకు సంబంధించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించారని ఎక్కడ ఎటువంటి పొరపాట్లు రాకుండా కట్టుదిట్టంగా ఎన్నికలను నిర్వహించిన అధికారులు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రామ స్వరాజ్యానికి కాంగ్రెస్ పునాది



**మొదటి పేజీ తరువాయి...**

సర్పంచులను, వేలాది మంది వార్డు సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించి అభినందించారు.

**కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టు**

సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాజకీయాల్లో ఏ పార్టీ జెండా ఎగరాలన్నా, ఏ నాయకుడి భవిష్యత్తు మారాలన్నా దానికి గ్రామ స్థాయి కార్యకర్తలే పునాది అని కొనియాడారు. గత పదేళ్లలో మునుపటి ప్రభుత్వం అప్రజాస్వామికంగా, కుట్రలతో వ్యవహరించిందని, కానీ తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించి గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలపరిచిందని పేర్కొన్నారు. "భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 శాతానికి పైగా స్థానాల్లో మూడు రంగుల జెండాను రెపరెపలాడించిన ఘనత మీదే" అని



ఆయన ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అన్నారు.

**ప్రతిపక్షాలవి మసిపూసి మారేడుకాయ చేసే రాజకీయాలు**

పంచాయతీ ఫలితాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఓటమిని జీర్ణించుకోలేక గులాబీ పార్టీ పత్రికల్లో అంకెల గారడీ చేస్తూ ప్రజలను మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. నిజాయితీగా గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితం పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితమే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.

**కార్యకర్తలకు భరోసా.. 'నేనున్నానంటూ' హామీ**

కొత్తగూడెం నియోజకవర్గంలో మిత్రపక్షం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని పొంగులేటి స్పష్టం చేశారు. "మీ శీనన్నగా నేను ఉన్నాను.. ఏ ఒక్క కార్యకర్తకు చిన్న నొప్పి తగిలినా అండగా ఉంటా" అని భరోసానిచ్చారు. తృటిలో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఆదుకుంటామని, క్రిస్మస్ పండుగ లోపే ప్రతి నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గెలిచిన వారిని గౌరవించుకుంటామని ప్రకటించారు.

**హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని మంత్రి పునరుద్ఘాటించారు. గడిచిన రెండేళ్లలో చేసిన సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి సోపానాలని ఆయన అన్నారు.

101

## 7093 సర్పంచ్ లుగా కాంగ్రెస్ ఛాంపియన్

ప్రాంతాలలో మూడో విడత కూడా కాంగ్రెస్ మద్దతుదారులకే ఓటర్లు మొగ్గు చూపడం కాంగ్రెస్ పాలనపై ప్రజలు వ్యక్తం చేసిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ గ్రామీణ రాజకీయాలలో స్పష్టమైన మార్పుకు ఇది సంకేతం అని, ఈ విజయం వెనక సమన్వయంతో కూడిన బలమైన ప్రచార వ్యూహాలే ప్రధాన కారణమని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు ఒకే వేదికపై సమన్వయం చేస్తూ గ్రామస్థాయి వరకు విస్తరించిన ప్రచారం పార్టీకి అనుకూలంగా మారిందని అన్నారు.

ప్రజల ఆశయాలకు అనుగుణంగా అద్దం పట్టే విధంగా వచ్చిన ఈ తీర్పు కాంగ్రెస్ పాలన పట్ల గ్రామీణ ప్రజలలో ఏర్పడిన సంపూర్ణ విశ్వాసానికి నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా అమలవుతున్న ప్రజాపాలన సంక్షేమ అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్న తీరు ఈ ఎన్నికల్లో స్పష్టమైందని, సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలలో బలమైన నమ్మకాన్ని కలిగించిందని గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి కూడా ఇందుకు నిదర్శనమని, ఆ చిత్తశుద్ధి ఓట్ల రూపంలో, కాంగ్రెస్ పార్టీని విజయ తీరాల వైపు నడిపించిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలలో మరింత విశ్వాసాన్ని పెంచాయని ప్రజలను నేరుగా కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధానం పార్టీ బలాన్ని పటిష్టం చేస్తుందని పేర్కొన్నారు. సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి అనే నినాదాలకు ప్రజలు పట్టం కట్టారని, గ్రామ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను ఎన్నుకోవడమే ఇందుకు నిదర్శనం అని, దళితులు మైనారిటీలు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కు మద్దతు తెలపడం గ్రామ పాలనా వ్యవస్థలో కొత్త దశ, దిశకు మార్గం సుగమం చేస్తుందని పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా ప్రతిఫలించిందని అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని, కేంద్రంగా చేసుకొని నిర్ణయాలు తీసుకుంటున్న తీరు తెలంగాణలో నూతన రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతుందని, ఈ విజయం కాంగ్రెస్ పార్టీపై మరింత బాధ్యతను పెంచిందని, గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి అనేకసార్లు చెబుతూ వచ్చారని, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రాలుగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతూ ఉందని, మూడు దశలలో జరిగిన ఎన్నికల్లో 7093 స్థానాలు సాధించి కాంగ్రెస్ ఛాంపియన్ గా నిలిచిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు తన శుభాకాంక్షలు తెలిపారు. నిన్నటి వరకు రాజకీయంగా పోటీ ఉన్న నేటి నుంచి గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. పల్లె సీమలే పట్టుకొమ్మలని, పల్లెల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి పరిపూర్ణమవుతుందని అన్నారు. తాగునీరు పారిశుధ్యం రహదారులు, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారికత, వసతులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజాసేవకు అంకితం కావాలని కోరారు. గ్రామాల ప్రగతే లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో బలమైన గ్రామ పంచాయతీలను నిర్మించుకుందామని, గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని అందుకు రాష్ట్ర

## గ్రామపంచాయతీ కొత్త సర్పంచ్‌లకు

# సమస్యల స్వాగతం

**రెండేళ్ల నుంచి గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు**

**కొత్త సర్పంచ్‌లు పరిష్కరిస్తారని ఆశిస్తున్న ప్రజలు**

**సవాళ్ల నడుమ ప్రమాణ స్వీకారానికి సన్నద్ధం అవుతున్న సర్పంచ్‌లు**




**వలిగొండ/ అక్షిత న్యూస్:** తాజాగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పరకాల మండలంలోని గ్రామాల్లో గెలిచిన నూతన సర్పంచులకు బాధ్యతలతో పాటు సమస్యల సవాళ్లు ఎదురవుతున్నాయి. గత రెండేళ్లుగా సర్పంచ్ ఎవరు లేకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకుపోయాయి. ఇప్పుడు కొత్తగా ఎన్నికైన సర్పంచుల రాకతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఆయా గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సైడ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు రోడ్లపై చెత్త పేరుకుపోయినా తొలగించేందుకు సిబ్బంది సహకారం అందకపోవడంతో పారిశుధ్య సమస్య తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో కొత్త సర్పంచులు పరిశుభ్రతపై ఆత్యవసర చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామ సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే పలు గ్రామాల్లో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో వాటిని తరిమివేయడానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. రోడ్లకు ఇరు వైపులా పెరిగిన చెట్లు, పొదలను తొలగించి రహదారు లను శుభ్రపరచాలన్న అభ్యర్ధనలూ వినిపిస్తున్నాయి.. అమలు చేయాలన్న అంశంపైనా ఆయా గ్రామస్తులు దృష్టి సారిస్తున్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్య లకు కొత్త సర్పంచ్ లు పరిష్కారం చూపుతూ అభివృద్ధికి బాటలు వేస్తారని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఈ సవాళ్లన్నింటిని ఎదుర్కొంటూ గ్రామాభివృద్ధికి ముందడుగు వేయనున్న సర్పంచులకు గ్రామ ప్రజలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నారు.

## రాహుల్ సోనియా గాంధీలపై

# బీజేపీది కక్ష సాధింపు చర్య

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** కేంద్ర ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకొని సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోనియా రాహుల్ గాంధీలపై వేధింపులకు పాల్పడడానికి నిరసిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు టిపిసిసి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ కమిటీ నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేసుల పేరుతో కొన్ని సంవత్సరాల నుండి ఈడిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై

వేధింపులకు పాల్పడి బీజేపీ రాక్షసానందం పొందిందని అన్నారు. ఢిల్లీ హైకోర్టు తీర్పు బీజేపీ కి చెంప పెట్టు వంటిదని అన్నారు.కాంగ్రెస్ అగ్ర నేతలను రాజకీయంగా దెబ్బతీయలనే దురుద్దేశంతో బిజెపి అక్రమ కేసులు బనాయించి ఢిల్లీ హైకోర్టు సైతం దీన్ని రాజకీయ ప్రేరేపిత కేసులుగా పరిగణించి ఈడి చార్జిషీట్ ను తిరస్కరించిందని అన్నారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన కుటుంబం వారిది అని అలాంటి నాయకులపై బీజేపీ కుట్రకు పాల్పడం హేయమైన చర్య అని అన్నారు. యావత్తు దేశ ప్రజలు బిజెపి అరాచకాలను గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాజ్యాంగ బద్ద సంస్థలను బీజేపీ తన స్వంత ప్రయోజనాలకు వాడుకుంటూ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీజేపీ వల్ల దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం శూన్యమని అన్నారు. తమ ఆప్తుల ఆస్తులు కాపాడాలానే తపనలో ప్రజా సంక్షేమం గాలికి వదిలేసింది అని విమర్శించారు.అనంతరం శ్రేణులను 2టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి స్వంత పూచీకత్తుపై విడుదల చేయనైనది.ఈ కార్యక్రమంలో వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్ మొక్కా శేఖర్ గౌడ్ బొడ్డు బొందయ్య కార్పొరేటర్లు రాపర్తి శరత్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు కాపా ఆదినారాయణ శెట్టి రంగారావు వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు నరాల నరేష్ నాయుడు గజ్జి సూర్యనారాయణ బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ జెర్రిపోతుల అంజనీ కుమార్ కిలారి అనిల్ ఏలూరి రవికుమార్ ఫజల్ విప్లవ కుమార్ గద్దం వెంకటయ్య బీరెడ్డి రమేష్ జి వి వి ఎల్ నరసింహారావు ఎదునూ సీతారాములు ముళ్ళపూడి సీతారాములు కోసూరి శ్రీనివాస్ బాలాజి నాయక్ లక్ష్మయ్య లింగాల రవికుమార్ వేల్పుల మురళి రత్నరాజు రత్నాకర్ సంపటం నరసింహారావు జాకీర్ హుస్సేన్ దామా స్వరూప అన్నపూర్ణ లక్ష్మీ సుకన్య పమ్మి అశోక్ వెన్నపూస సీతారాములు వసీం మహమూద్ రాజీవ్ గాంధీ అన్వేష్ గౌడ్ రాకేష్ దొడ్డా ప్రవీణ్ పత్తికొండ శ్రీనివాస్ పర్వత శ్రీనివాస్ కొంగర సంగయ్య ఫరీద్ ఖాద్రి సందీప్ నాగేశ్వరరావు యశ్వంత్ కే నారాయణ పుల్లారావు మంగ కుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌ల ఎన్నిక పూర్తి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండలంలో ఐదు గ్రామాలకు ఉపసర్పంచ్ లను రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఎన్నిక ప్రక్రియ నిర్వహించి వారికి నియామక పత్రాలను అందజేయడం జరిగిందని సహాయ ఎన్నికల అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.శేషగిరిశర్మ తెలిపారు. ఎన్నికైన ఉపసర్పంచ్లు వెంకటాద్రిపాలెం దాసరాజు అంజయ్య, అవంతిపురం ఉప్పుతల మహేష్. ములకలకాలవ షేక్ జానీ పాషా, రాయినిపాలెం చిలకల సతీష్, సీత్యతండా ధనావత్ మంగ్యా ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. ఈ నెల 14న కోరం లేక ఎన్నిక జరగలేదని ఆయన తెలిపారు. ఈ నెల 22న పంచాయతీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్ జిల్లా మాస్టర్ ట్రైనర్ గుడిపటి కోటయ్య రిటర్నింగ్ అధికారులు బి.బిక్షపతి జి.గోపయ్య, ధర్మనాయక్, వీరయ్య, రాజు, కె.కృష్ణకాంత్ నాయక్, చంద్రయ్య, ఎండి.ఉస్మాన్, కురువానాయక్ పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో కాంగ్రెస్ నిరసన ర్యాలీ

**బీజేపీ ఎంపీ ఆఫీస్ ముట్టడికి యత్నం, నేతల అరెస్ట్**






**కరీంనగర్ టౌన్, అక్షిత న్యూస్ :** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను కావాలనే ఈడీ కేసులతో కేంద్ర ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపిస్తూ కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఢిల్లీ కోర్టు ఈడీ కేసులను తప్పుపట్టిన నేపథ్యంలో ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు చేపట్టిన ఈ ఆందోళనలో నగరంలోని కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుంచి చైతన్యపురిలోని బీజేపీ ఎంపీ క్యాంపు కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా బయలుదేరగా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పిటిసికి తరలించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్ మోదీ ప్రభుత్వం ఈడీ, ఎలక్షన్ కమిషన్‌లను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలను అణిచి వేయాలని చూస్తోందని విమర్శించగా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధారాలు లేకుండా గాంధీ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేసినందుకు ప్రధాని మోదీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అంజన్ కుమార్, సిరాజు హుస్సేన్, బానోతు శ్రావణ్ నాయక్, అరుణ్ కుమార్‌తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ గులాబీ జెండా పదిలం

**మాజీ ఎంపీ నామ**

**పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయాలు అధికార పార్టీకి చెంపపెట్టు**

**బిఆర్ఎస్ శ్రేణులు చేసిన పోరాటం ప్రశంసనీయం**

**మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ గులాబీ జెండా పదిలంగా ఉందన్న విషయం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలతో స్పష్టమైందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్‌లు ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులకు నామ అభినందనలు తెలిపారు. రానున్న ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ఐక్యత ఇదే ఉత్సాహంతో పని చేస్తే ఘన విజయం సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను మరోసారి చూడాలనే ఆకాంక్ష బలంగా ఉందన్నారు. అధికార పార్టీ ఆగడాలకు తట్టుకొని కూడా బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసి గెలుపొందిన ప్రజాప్రతినిధుల విజయం అధికార పార్టీకి చెంపపెట్టులాంటిదని అన్నారు. ఒత్తిళ్లు బెదిరింపులు అడ్డంకులు ఎదురైనా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు గ్రామీణ స్థాయిలో బిఆర్ఎస్ శ్రేణులు చేసిన పోరాటం ప్రశంసనీయమన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని గెలిచినా ఓడినా గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ పాలనలో సర్పంచ్‌లు ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యుల పాత్ర కీలకమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని గెలిచిన ప్రజాప్రతినిధులు ఆ నమ్మకాన్ని మరింత బలపర్చే విధంగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలై గ్రామాల రూపురేఖలు మారాయని అన్నారు. అదే అభివృద్ధి దిశను కొనసాగించాల్సిన బాధ్యత ఇప్పుడెన్నికైన ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

## న్యాయమే గెలిచింది

**నేషనల్ హెరాల్డ్ కేసుపై షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** నేషనల్ హెరాల్డ్ కేసులో తమ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జిషీటును దిల్లీ కోర్టు పరిగణనలోకి తీసుకోకపోవడం భారతీయ జనతా పార్టీకి చెంపపెట్టు అని షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ కు మంగళవారం ఊరట లభించడంతో.. కాంగ్రెస్ దేశవ్యాప్తంగా భాజపా కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టింది. ప్రతీకార రాజకీయాల కోసం దర్యాప్తు సంస్థలను మోదీ సర్కారు వాడుకుంటోందని ఆరోపించారు. దాని తీరుపై పార్లమెంటు లోపల, వెలుపల పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహా రెడ్డి,కార్పొరేషన్ చైర్మేన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జంగా నర్సింహులు, సుదర్శన్ గౌడ్, గూడ వీరేష్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నేతలు జితేందర్ రెడ్డి, నర్సప్ప గూడ కృష్ణ, శివ, మల్లేష్, దయానంద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**



**భువనగిరి/ అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా  అన్నారు. జిల్లా కేంద్రం లోని ఎస్ వి హెూటల్ కాన్ఫరెన్స్ హల్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు  తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్  హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రీడేషన్ కార్డులు కల్పించాలని,50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు  పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం డి. ఫసిఓద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కదిర్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డుకాదు



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి  చెందిన ఆటో డ్రైవర్ మేకల రమేష్ కుమార్తె హర్షిణి వైద్య విద్యలో పీజీ రేడియాలజీ విభాగంలో సీటు సాధించగా భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయం బాలసముద్రం నందు గురువారం రోజున  హర్షిణిని శాలువాతో సన్మానించారు. పూల మొక్క ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో వైద్య విద్యకు పెద్దపీట వేసింది కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ప్రతిభ ఉంటే పేదరికం అడ్డు కాదని మేకల హర్షిణి నిరూపించింది.  మేకల రమేష్ కు త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం అండగా ఉందని తెలిపారు

ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం ఏర్పడి విజయవంతంగా కొనసాగుతుందని ప్రశంసించారు. ఆటో డ్రైవర్ల పిల్లల విద్యాభివృద్ధికి, వ్యక్తిగత అవసరాలకు, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం రుణ సదుపాయాన్ని అందిస్తూ వారికి అండదండగా నిలుస్తోందని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో వందల సంఖ్యలో ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నారని ఉపాధి కరువైందని విమర్శించారు

కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,  కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, కుసుమ లక్ష్మీ నారాయణ, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం బాధ్యులు రవీందర్ రెడ్డి, ఈసంపెల్లి సంజీవ్, మడికొండ బాబు, జిలకర స్వామి, చీకటి కుమార్, బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, మిట్టపెల్లి రమేష్, జేకే, రమేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్-అదాలత్  ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎస్పీ డి.జానకి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** డిసెంబర్ 21న జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్ ను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి లోక్-అదాలత్ ఒక ఉత్తమ అవకాశమని, రాజీకి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు పరస్పర సమ్మతితో రాజీ పడవచ్చని పేర్కొన్నారు. అనవసర గొడవల వల్ల జీవితాలు ఇబ్బందుల పాలవకుండా, రాజీ ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్టే అవుతాయని అన్నారు. రాజీకి అర్హమైన కేసుల్లో ప్రత్యేక దృష్టి %-% అధికారులకు సూచనలు ఈ నెల 21 (ఆదివారం) జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా, జిల్లా వ్యాప్తంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి రాజీకి అర్హమైన అన్ని కేసుల్లో ఇరు వర్గాల సమ్మతితో రాజీ కుదిరేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌ఓలు మరియు కోర్ట్ డ్యూటీ అధికారులను ఎస్పీ ఆదేశించారు. అదేవిధంగా సైబర్ నేరాల విషయంలో, మోసగాళ్ల చేతిలో బాధితులు కోల్పోయిన డబ్బులు వీలైనంత త్వరగా బాధితులకు అందేలా చూడాలని, రూ.25,000 కంటే తక్కువ మొత్తం కోల్పోయిన కేసుల్లో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు స్వీకరించి, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

జాతీయ మెగా లోక్-అదాలత్ విజయవంతం కావాలంటే అధికారులు నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసుల్లో ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, సాధ్యమైనంత ఎక్కువ కేసులు రాజీ పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు.

# 21న జాతీయ మెగా లోక్-అదాలత్

కేసుల పరిష్కారానికి లోక్-అదాలత్‌ను వినియోగించుకోండి

కుటుంబ, ఆస్తి వివాదాలకు శాంతియుత పరిష్కారం

జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్



నారాయణఖేడ్ అక్షిత ప్రతినిధి: ఈ నెల 21న జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్ ను ఉదేశించి జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడవచ్చు అన్నారు. అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని, రాజీ కుదుర్చుకోవడం ద్వారా ఇరు వర్గాలు గెలుపొందినట్లు అవుతుంది అన్నారు. ఈ నెల 21 ఆదివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించడం జరిగింది. ఎస్. హెచ్.ఓ లు, కోర్ట్ డ్యూటీ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం అన్ని కేసులలో ఇరువర్గాల సమ్మతితో రాజీపడేలా చూడాలని అన్నారు.

సైబర్ నేరాలకు సంభందించి, సైబర్ మోసగాళ్ల చేతిలో బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా భాదితులకు అందే విధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు తీసుకొని,ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేయాలని అధికారులకు సూచించడం జరిగింది.

ఈ నెల 21న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారుల నుండి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు భాధ్యత యుతంగా వ్యవహరించి, రాజీ పదదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు.

# బి సి జెఎసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తో బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేసినటువంటి చట్టాన్ని ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టాలని అందుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని రాజకీయ పార్టీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేస్తూ ప్రధాన డిమాండ్ తో తిరుమలగిరి మండల కేంద్రం లోని పూలే - అంబేద్కర్ చౌరస్తాలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహనీయులకు పూలదండలు వేసి నిరాహార దీక్ష చేపట్టారు. బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తిరుమలగిరి మండల రజక సంఘం అధ్యక్షులు పులిమామిడి సోమన్న అధ్యక్షత వహించారు.ఈ దీక్షకు పలువురు మద్దతు తెలియజేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్త గట్టు మల్లయ్య మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి బి సి డిక్లరేషన్ ప్రకటించి ఆ తర్వాత దానిని అమలు చేయకుండా సాకులు చెబుతున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకుపోయి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బిసి బిల్లు ను చేర్చి రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాం ప్రభు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బి సి జేఏసీ ఆధ్వర్యంలోనే రాబోయే ఏటువంటి ఎన్నికలైనా అభ్యర్థులను నిలబెట్టి మా ఓటు మేమే వేసుకుని మా సీటు మేమే గెలుచుకొని రాజకీయ పార్టీలను శంకరగిరి మాన్యాలకు పట్టించి రాజకీయంగా సమాధి చేస్తామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాడి సాధించినటువంటి ఏబిసిడి వర్గీకరణ రిజర్వేషన్ల అనుభవంతో బిసి రిజర్వేషన్లకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. సిపిఐ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగన్న, ఎల్ హెచ్ పి ఎస్ సంగారాభేరి రాష్ట్ర కార్యదర్శి మాలోతు జేత్యా నాయక్ , యూట్యూబర్ లతా శ్రీ దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేసి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, ఏలిసోజు దీనదయాల్, కందుకూరి ప్రవీణ్,గిలకత్తుల రాము గౌడ్, షేక్ ఖాసిం,పోరెళ్ల లక్ష్మయ్య, పసునూరి శ్రీనివాస్,పయ్యావుల వెంకన్న, రూపాని వెంకన్న, ఆరాణి సోమరాజు, దుస్సా రామ్మూర్తి, చింతకింది సోమనారాయణ, ముద్దంగుల యాదగిరి చిలకల ప్రకాష్, శీలా ఉపేందర్,నలుగురి రమేష్, పులిమామిడి యాదగిరి, గిలకత్తుల హనుమాన్,మద్దూరి రాములు,పులిమాటి వెంకన్న, రూపాని వెంకన్న, బోనగిరి ముత్తయ్య, బుషిపాక ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## స్విన్ బాన్ యూనివర్సిటీలో మాస్టర్ డిగ్రీ పట్టా అందుకున్న అంతటి రాకేష్ గౌడ్





రామన్నపేట అక్షిత ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్ చిన్న కుమారుడు అంతటి రాకేష్ గౌడ్, ఉన్నత విద్య అభ్యసించాలని ఉద్దేశంతో పై చదువులకు ఆస్ట్రేలియాకు వెళ్లి మెల్బోర్న్ కేంద్రంగా చదువును కొనసాగిస్తూ స్విన్బర్ ల్ యూనివర్సిటీలో సప్లై అండ్ చైన్ ఇన్నోవేషన్ లో మాస్టర్ డిగ్రీ అందుకోవడం జరిగింది. ఇందుకుగాను,బంధుమిత్రులు స్నేహితులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## క్రిస్మస్ సందర్భంగా చీరల పంపిణీ



వరంగల్, అక్షిత బ్యూరో: క్రిస్మస్ పండుగ సందర్భంగా గురువారం 13 డివిజన్ దేశాయిపేట్ లోని శారా యేసుపాదం గృహము లో స్థానిక కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి ముఖ్య అతిధిగా విచ్చేసి 100 మంది దేశాయిపేట్ పేద వితంతువులకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో స్థానికులు జన్ను అనిల్ కుమార్, కొత్తూరి యాకెందర్, పోగుల రాము, బొచ్చు అనిల్, భర్తపురం జాజి, సన్నీ, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

సిపిఎం సర్పంచులకు సన్మానం



రామన్నపేట అక్షిత ప్రతినిధి: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రచారంజక పాలన చేసి గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. రామన్నపేట మండలంలో సిపిఎం బలపరిచిన మునిపంపుల,దుబ్బాక గ్రామాల సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం, గట్టు నర్సింహా ను స్థానిక సిపిఎం కార్యాలయంలో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రలోభాలు మితి మీరి పోతున్న తరుణంలో ప్రజలను ప్రలోభపెట్టకుండా పోరాటలే పెట్టుబడిగా గెలవడం అభినందనీయమని అన్నారు. ప్రజల సమస్యలను అనునిత్యం అధ్యయనం చేసి పరిష్కారం కొరకు చొరవ చూపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు దక్కే విధంగా చూడాలని అర్హులైన వారికి ఇండ్లు, పెన్షన్స్, రేషన్ కార్డులు అందించి గ్రామాలను కమ్యూనిస్టు కోణంలో ఆదర్శంగా నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలోగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగిరు కిష్టయ్య, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు బోయిని ఆనంద్,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు,మండల కమిటి సభ్యుడు మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్, అక్షిత బ్యూరో:** అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించడంతో పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని సీపీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత వరంగల్ పోలీస్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేసి... శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డీసీపీ నుంచి మొదలుకొని హెూంగార్డ్ స్థాయి వరకు అందరూ ఎన్నికలు ప్రకటన తేది నాటి నుండి ప్రణాళిక ప్రకారం పనిచేయడంతో పాటు పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బందోబస్ నిర్వహించి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో కీలకంగా నిలిచిన పోలీస్ కమిషనర్ అధికారులు, పోలీస్ సిబ్బందిని అభినందనలు తెలియజేసారు.

## ఇది గ్రామ ప్రజల విజయం..

### మల్యాల సర్పంచ్ ఇంగ నరేష్...



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందిన నూతన సర్పంచ్ ఇంగ నరేష్ మాట్లాడుతూ గట్ల మల్యాల గ్రామ ప్రజలు నన్ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు అని తెలిపారు. గ్రామ ప్రజలు ఏ ఆశయం ఏ లక్ష్యంతోనైతే నన్ను ఎన్నుకున్నారో ప్రజల ఆశయం లక్ష్యం కోసమే పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. నా గెలుపు కోసం పాటుపడ్డ బిఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తకు వార్డ్ మెంబర్స్ కు ,ఓటర్స్ కు ధన్యవాదాలుఅని తెలిపారు. మండలంలో వాగు వివతల గల గ్రామపంచాయతీలలో మన గట్ల మల్యాల గ్రామపంచాయతీకి ఒక మంచి పేరు ఉంది. ఆ పేరును కాపాడుతునే ఇంకా మన గ్రామ పంచాయతీని అభివృద్ధి తో పాటు ఇతర గ్రామాలకు ఆదర్శంగా తెస్తానని గట్ల మల్యాల గ్రామ ప్రజలకు తెలుపుతున్నాను అన్నారు.

## నేడు కూడా కొన్ని మండలాలకు విద్యుత్ బంద్

### ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ 220 కెవి సబ్ స్టేషన్లో స్టేషన్ ఈ నెల 19న మరమ్మతులు చేపట్టినందున ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ ఏం.శ్రీనివాసాచారి తెలిపారు. గురువారం స్థానిక డివిజన్ కార్యాలయంలో ఇంజనీర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ టౌన్ ఒన్, టు టౌన్, మిర్యాలగూడ రూరల్, త్రిపురారం, వేములపల్లి మండలాలకు సంబంధించిన 33 కెవి/11 కెవి సబ్ స్టేషన్లకు కరెంటు ఉండదన్నారు. సందర్భాన్ని బట్టి మాడుగులపల్లి 132 కెవి సబ్‌స్టేషన్ నుండి అవసరాన్ని బట్టి బ్యాక్ ఫీడింగ్ సప్లై తీసుకోవడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఏడిఈలు కోడిరెక్క రవికుమార్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మధుమేహం వైద్య పరీక్షలను పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** మధుమేహం వ్యాధిగ్రస్తులకు చేపట్టిన రెటినోపతి వైద్య పరీక్షల కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్లో వనపర్తి జిల్లాలో చేపట్టిన రెటినోపతి వైద్య పరీక్షల కార్యక్రమం తీరుతెన్నులపై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు గుర్తించిన దాదాపు 19500 మంది మధు మేహం వ్యాధిగ్రస్తులకు భవిష్యత్తులో రేటినోపతి వ్యాధి వల్ల దృష్టి కోల్పోకుండా ముందుగానే గుర్తించి వైద్యం అందించే ఉద్దేశ్యంతో నవంబర్ మాసంలో గ్రామాలకు వెళ్లి మధుమేహం వ్యాధిగ్రస్తులకు రేటినోపతి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇది వంద పనిదినల్లో లక్ష్యం పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు 2238 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 175 మందికి రేటినోపతి లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. వీరిలో (9) మందికి డయాబెటిక్ రేటినోపతి లక్షణాలు తీవ్రంగా ఉండటాన్ని గుర్తించి మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ లోని సరోజినీ కంటి ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు. రోగులకు హైదరాబాద్ వెళ్ళడానికి ఇబ్బందులు కలుగుతున్నందున నాగర్ కర్నూల్ జిల్లాలోని తుడుకుర్తి ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రితో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఇకనుండి గుర్తించిన రేటినోపతి రోగులను తుడుకుర్తి ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు చేసేందుకు వైద్యులు వచ్చినప్పుడు మధుమేహం వ్యాధి ఉన్న ప్రతి ఒక్కరూ రేటినోపతి కంటి వైద్య పరీక్ష చేయించుకునే విధంగా ఆశా, ఎ.ఎన్.యంలకు బాధ్యత కల్పించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, జిల్లా నోడల్ ఆఫీసర్ డా రియాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద లింకులు, కాల్స్‌కు దూరంగా ఉండాలి

### ప్రజల భద్రతకే పోలీసుల సైబర్ అవగాహన చర్యలు

### జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్




**నారాయణఖేడ్,అక్షిత ప్రతినిధి:** సైబర్ నేరాల నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని పోలీసు శాఖ చేస్తున్న విస్తృత ప్రయత్నంలో భాగంగా, ఈ రోజు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాన కల్పించే వివిధ రకాల ఆన్లైన్ మోసాలను సూచించే పోస్టర్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆవిష్కరించారు.

ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్ల వివిధ రకాల మోసాలను పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వీడియో కాల్స్ చేయరాని, అసలు డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని గుర్తించాలని అన్నారు.

నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్లను, వెబ్‌సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా లింకులు పంపి మోసపూరిత వాగ్దానాలతో ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు అన్నారు.

సైబర్ నేరస్తులు పన్నిన మోసపూరిత ఆఫర్లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా లింకులు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఇన్స్పెక్టర్స్ రవి, సదా నాగరాజు, సైబర్ సెల్ సిబ్బంది ఉన్నారు.

# రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి

**సివిల్ సప్లై అధికారులు సూచించిన మిల్లులకు పంపించాలి**

**ధాన్యం దించుకున్న మిల్లర్లు వెంటనే రశీదు పంపించాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** కష్టపడి ధాన్యం పండించిన రైతులకు సకాలంలో డబ్బులు వారి ఖాతాలో జమ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సహకార సంఘం, సివిల్ సప్లై అధికారులతో వరి కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొన్నాము, ఇంకా ఎంత ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావాల్సి ఉంది, ఇప్పటి వరకు ఎంతమంది రైతుల ఖాతాల్లో డబ్బులు అయ్యాయి అనే వివరాలను సమీక్షించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1.87 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇంకా మరో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ కొనుగోలు చేసిన ధాన్యంలో ఇంకా దాదాపు 21 వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి ట్యాబ్ ఎంట్రీ పెండింగ్ లో ఉందని, మిల్లర్లు దించుకున్న ధాన్యానికి సంబంధించి వెంటనే రశీదు పొంచాలని సూచించారు. మిల్లర్లు రశీదు ఇవ్వకపోవడం వల్ల ట్యాబ్ ఎంట్రీ కాకుండా రైతులకు డబ్బులు చెల్లించలేకపోతున్నామని తెలిపారు. మిల్లర్ల నుండి రశీదు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు తూకం చేసిన ధాన్యాన్ని తమకు ఇష్టం వచ్చిన మిల్లుకు పంపించడానికి వీలు లేదని, సివిల్ సప్లై అధికారి సూచించిన మిల్లుకు మాత్రమే ధాన్యం పంపించాలని చెప్పారు.అలా జరగని పక్షంలో అట్టి ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేయవద్దని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, పిడి డీఆర్డిఒ ఉమాదేవి, జిల్లా సహకార సంఘం అధికారి ఇందిరా, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డియం. జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పోరులో విజయం సాధించిన బీసీలకు కృతజ్ఞతలు




**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన బీసీ సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో బీసీ సమాజ్ బాధ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ భావజాలం గ్రామ గ్రామాన, వాడ వాడలా విస్తరించేలా బీసీ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల పోరాటాల ఫలితంగా మూడు విడతల్లో జరిగిన పల్లెపోరులో ఘన విజయం సాధించటం తో పాటు జనరల్ స్థానాలలో 50 శాతానికి పైబడి విజయం సాధించిన బీసీ సర్పంచులకు,వార్డు మెంబర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 42 శాతం ఇస్తామని ప్రకటించి 17 శాతం ఇచ్చిన ఈరోజు 50 శాతానికి పైబడి గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించి 17 శాతం తోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన ప్రభుత్వానికి ఒక ఆత్మగౌరవ ఉద్యమంగా, తెలంగాణ ముఖచిత్రాన్ని నిర్ణయించే ఎన్నికలుగా భావించిన బీసీలు అత్యధిక స్థానాలు గెలిచి గుణపాఠం చెప్పారన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీసీల గెలుపులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో జరగబోవు ఎంపీటీసీ ,జడ్పిటిసి ఎన్నికల్లో అన్ని పార్టీలు ఎక్కువ సీట్లు ఇవ్వాలని లేనిపక్షంలో సర్పంచ్ ఎన్నికల తరహాలోనే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా బీసీలు తమ ప్రతాపాన్ని చూపెట్టి అత్యధిక స్థానాలు గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్లి తమ బలాన్ని అన్ని పార్టీలకు చూపెట్టి బీసీల రాజ్యాధికార దిశగా ముందుకు వెళ్తామని శ్రీనివాస్ సాగర్ అన్నారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పాలమూరు వెంకటేష్ గౌడ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి శేఖర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ

## 100 రూపాయల పొదుపుతో కుటుంబానికి పెద్ద ఆర్థిక సాయం..



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** నర్మెట పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడగా ఉన్న విజ్జగిరి లక్ష్మయ్య మరణించినందుకు అతనికి పొదుపు సంఘం లో సామూహిక నిధి ప్రీమియం అభయనిది పొదుపులు మరియు బోనస్ మొత్తం కలిసి 65,305 రూపాయలు అతని భార్య నామిని విజ్జగిరి లత కు పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమం లో రాజగోపాల్పేట పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు కడారి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నర్మెట్ట గ్రామంలో ఇంకా చాలామంది యువత పొదుపు సంఘంలో చేరన వాళ్ళు ఉన్నారు. ఇలాంటి ఆకస్మితిగా ఆపదలు మనిషికి చెప్పి రావు అందుకనే పొదుపు సంఘం ఆర్థికంగా మన కుటుంబాన్ని నిలబెడుతుంది.నెల 100 రూపాయల పొదుపుతో వ్యక్తి కుటుంబానికి ఆర్థికంగా భరోసానిచ్చేది పొదుపు సంఘం మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్మేట పురుషుల సంఘం అధ్యక్షులు పత్తెం బాలయ్య ఉపాధ్యక్షులు, ముస్కిర్ పరుశరాములు, పాలవర్గ సభ్యులు ధన్ రాజ్, కనకయ్య, నర్సింలు, పుర్ర రవి, రాములు మరియు సంఘ ఘనకులు గంధమల్ల రఘు పాల్గొన్నారు.

## పసరగొండ ఎన్నికల్లో బీజేపీ పాగాలి





**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** పరకాల నియోజకవర్గ పరిధిలోని పసరగొండ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా, జీడబ్ల్యూఎంసీ 60వ డివిజన్ కార్పొరేటర్ %ం% పసరగొండ ఇంచార్జి డా. దాస్యం అభినవ్ భాస్కర్ నేతృత్వంలో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరిని జిల్లా బిజెపి అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గెలుపొందిన ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

అలాగే, పసరగొండ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 10 వార్డులకు గాను 6 వార్డుల్లో ఘన విజయం సాధించి, సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్న సందర్భంగా, పార్టీని విజయపథంలో నడిపించిన డా. దాస్యం అభినవ్ భాస్కర్ ను జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ , పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కాలిప్రసాద్ , మాజీ సర్పంచ్లు మంద ఐలయ్య, రమేష్ జిల్లా నాయకులు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాదు

**దాస్యం వినయ్ భాస్కర్**



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** హనుమకొండ కు చెందిన ఆటో డ్రైవర్ మేకల రమేష్ కుమార్తె హర్షిణి వైద్య విద్యలో పీజీ రేడియాలజీ విభాగంలో సీటు సాధించగా. భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయం బాలసముద్రం నందు గురువారం రోజున హర్షిణిని శాలువాతో సన్మానించారు పూల మొక్క ను అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ తెలంగాణలో వైద్య విద్యకు పెద్దపీట వేసింది కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ప్రతిభ ఉంటే పేదరికం అడ్డు కాదని మేకల హర్షిణి నిరూపించింది. మేకల రమేష్ కు త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం అండగా ఉందని తెలిపారు. ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం ఏర్పడి విజయవంతంగా కొనసాగుతుందని ప్రశంసించారు. ఆటో డ్రైవర్ల పిల్లల విద్యాభివృద్ధికి, వ్యక్తిగత అవసరాలకు, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం రుణ సదుపాయాన్ని అందిస్తూ వారికి అండదండగా నిలుస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో వందల సంఖ్యలో ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నారని ఉపాధి కరువైందని విమర్శించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, కుసుమ లక్ష్మీ నారాయణ, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం బాధ్యులు రవీందర్ రెడ్డి, ఈసంపెల్లి సంజీవ్, మడికొండ బాబు, జిలకర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి జహంగీర్ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని గార్డియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అతనిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండా కృష్ణా రేడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ మండల ఏస్సీ సేల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య గ్రామా పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ మండల ముఖ్య నాయకుడు లకవత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## అదరగొట్టేసిన ఇద్దరు స్నేహితులు( క్లాస్మేట్స్ )



**అక్షిత న్యూస్ మునగాల:** సూర్యాపేట జిల్లా మునగాల మండలం నర్సింల గూడెం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో చదువుకున్న ఇద్దరు స్నేహితులు నర్సింల గూడెం గ్రామానికి చెందిన మొగిలిచర్ల సీతారాములు పక్క గ్రామం రేపాల గ్రామానికి చెందిన తుమ్మ సతీష్ ఇద్దరు ఒకే క్లాస్ మెంట్ డిసెంబర్ 14వ తారీఖున స్థానిక సంస్థ ఎన్నికల్లో పక్కపక్క గ్రామాలైన నర్సింహులగూడెం %ం% రేపాల గ్రామంలో ఒకే క్లాస్ మెంట్ ఒకే పార్టీ నుండి ఒకేరోజు గెలుపొంది ఉప సర్పంచ్ పదవి దక్కించుకున్నారు ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పోటీ చేయడం జరిగిందని జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి శ్రమిస్తామని అన్నారు రాబోయే రోజుల్లో యువతకు అవకాశాలు కల్పించాలని వారు అన్నారు

## సర్పంచ్లుగా ఇద్దరికి చోటు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండలంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచుగా ఒకరు, ఉప సర్పంచులుగా ఇద్దరు ముస్లిం మైనారిటీలు మండలం చరిత్రలో తొలిసారి ఎన్నికయ్యారు. మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ జనరల్ స్థానంలో సర్పంచిగా షేక్ బానుబేగం, ములకలకాల్వ గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా ఎంపికై ఉప సర్పంచ్ గా షేక్ జానిపాష, ఆలగడప గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా షేక్ అక్బర్ పాషాలు ఎన్నికయ్యారు. అందరు కలిసి ఎన్నుకోవడం పట్ల రాష్ట్ర మండలంలోని ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు.

## నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నిరసన ర్యాలీ



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో గురువారం హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ , రాహుల్ గాంధీ పై ఈడీ ద్వారా వేధింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో, ఆ కేసుల్లో ఢిల్లీ కోర్టు ఈడీ చర్యలను తప్పుబట్టిన అంశాలను ప్రజలకు వివరించేందుకు ఈ ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిపక్ష గొంతులను అణిచేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ చర్యలపై గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తాయని తెలిపారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, లైబ్రరీ చైర్మన్ అజీజ్, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీ రాజాలీ, మామిండ్ల రాజు, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంకుష్బీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ ఎస్సీ సెల్ చైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ, పులి అనిల్, బిసి సెల్ చైర్మన్ విక్రమ్,గుంటి స్వప్న,సమత,నసీం జా మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట్ పోలీస్ స్టేషన్లో ఉచిత వైద్య శిబిరం



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో సికింద్రాబాద్ లోని ఈస్ట్ మారెడ్ పల్లి లో గల శనాయ్ హస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. శనాయ్ హాస్పిటల్ డైరెక్టర్లు అర్జున్ దీన్ దయాల్, అంకిత దీన్ దయాల్ సౌజన్యంతో పోలీసులకు సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. అనంతరం శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు ఎప్పుడూ బిజీగా ఉంటారని వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపకపోవడంతో పలు వ్యాధులకు గురవుతున్నారని చెప్పారు. విధులు ఎంత ముఖ్యమో కుటుంబం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని చెప్పారు. శామీర్ పేట్ పోలీస్ ట్షన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా శనాయ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ఈ వైద్య పరీక్షలకు సహకరించిన శణయ్ హాస్పిటల్ డైరెక్టర్లకు, డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంబిబిఎస్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అశోక్ పిలై మాట్లాడుతూ వైద్య పరీక్షల్లో భాగంగా బిపి, షుగర్, థైరాయిడ్, ఆర్ బి ఎస్ , కొలెస్ట్రాల్, సి బి పి లాంటి టెస్టులు చేయించడం జరిగిందని చెప్పారు. రిపోర్టులో వచ్చిన అనంతరం సంబంధిత డాక్టర్లను కలిసి వారి సలహా మేరకు మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ పిళ్ళై, ఎంబిబిఎస్ జనరల్ ఫిజీషియన్, డి ఐ రాజు, అడ్మిన్ ఎస్ఐ సోమిరెడ్డి, ఎస్సై కృష్ణ, ఎస్ఐ రమేష్, మార్కెటింగ్ మేనేజర్ మచ్చేందర్ యాదవ్, ల్యాబ్ టెక్నీషియన్ వంశీ, సుమన్, సంపూర్ణ, హీనా, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.